సాక్షి

# మెట్రో భవన్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు



సాక్షి, సిటీబ్యూరో: బేగంపేట్‌లోని హైదరాబాద్ మెట్రో రైలు లిమిటెడ్ కార్యాలయం మెట్రోభవన్‌లో గురువారం సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. రంగు రంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలతో మహిళా ఉద్యోగులు ఉత్సాహంగా పాటలు పాడుతూ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెచ్ఎంఆర్ఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రకృతికి నివాళులర్పించి మహిళలను గౌరవించే పండుగ బతుకమ్మ అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రానికి ఈ పండుగ గర్వకారణమన్నారు. ఈ సంప్రదాయ వేడుక అంతర్జాతీయ ఖ్యాతిని ఆర్జించిందన్నారు.

11/10/2024 | Hyderabad (Hyderabad) | Page : 24
Source : https://epaper.sakshi.com/